కాంగ్రెస్‌కు తిరుగులేదు: సామ ఇంద్రపాల్‌రెడ్డి



దుర్గానగర్‌లో ప్రచారం చేస్తున్న సామ ఇంద్రపాల్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి: చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కో–ఆర్డినేటర్ సామ ఇంద్రపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ ,కాటేదాన్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కాలనీ వాసులను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడిం చిన ముఖ్యమంత్రి పదవిని కైవసం చేసుకున్న రేవంత్ రెడ్డి సైన్యం బలంగా ఉందన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని, బీఆర్ఎస్ పాల నలో ప్రజలు మోసపోయి కాంగ్రెస్ పాలనను ఎం చుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు.కేంద్రం లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షుడు ఎస్ ధనంజయ్ ,జీవ న్‌గౌడ్ ,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి



నెమలినగర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ తదితరులు



టీఎన్జీవోస్ కాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

మణికొండ: దశాబ్దాల కాలంగా కలగా ఉన్న రాష్ట్రాన్ని సాధించటంతో పాటు అన్ని రంగాల అభివృద్ధి, ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆ ర్‌కే దక్కుతుందని గండిపేట మండల బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కర్త, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎం. ప్రవీణ్‌యాదవ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జి.వెం కటేశ్‌యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసానికి మద్దతుగా శుక్రవారం మణికొండ, నార్సింగి, మంచిరేవుల, పుప్పాలగూడ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లోనూ ప్రజలకు అన్ని రకాల సంక్షేమం, రాష్ట్రం అభివృద్ధి చెందాలం టే ప్రజలు ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిం చాలని కోరారు. ఆయన గతంలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా జిల్లా అభివృద్ధికి ఎంతో కృ షి చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు బి.శ్రీ రాములు, ఆర్. నర్సింహ, నాయకులు, కౌన్సిల ర్‌లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ కాలనీలో..

మైలార్‌దేవ్‌పల్లి: మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన పార్టీలను ప్రజలు నమ్మరాదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు యంజాల మహేష్‌రాజ్ అన్నారు. శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరి ధిలోని టీఎన్జీవోస్ కాలనీ ,ఆప్కోకాలనీలో ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ మాయ మాటలతో అధికారంలోకి వచ్చి ప్రజ లను మోసం చేస్తుందన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపిం చారు. ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాశిగారి యాదగిరి, సం కూరి జయప్రకాష్ , సీతారాం, మహిపాల్ , మసున వెంకటేష్ ,రాముయాదవ్ ,ఎల్లప్ప, రచ్చ యాదగిరి, సంకూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన బీఆర్‌ఎస్ యువ నేతలు



కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన బీఆర్‌ఎస్ యూత్ నేతలు

శంషాబాద్: శంషాబాద్ బీఆర్ఎస్ యూత్ నేతలు పెద్ద సంఖ్యలో బీజేపీ చేరారు. బీజేపీ జిల్లా ఉపాధ్య క్షుడు చింతల నందకిశోర్, సీనియర్ నాయకులు నానవాల కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం శంషాబాద్ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మేకల ఆనంద్ ముదిరాజ్‌తో పాటు 100 మంది యువనేతలు చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొం డా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. యువత భవిష్యత్తుకు బీజేపీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో దేవేందర్, శంకరప్ప, బాత్కు శ్రీని వాస్, భాస్కర్‌రెడ్డి, వంశీయాదవ్, బండి శ్రీనివాస్, మెట్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం..

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల నందకిశోర్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం స్థానిక 20 వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరోసారి కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ పాల నకు మద్దతు ఇవ్వాలన్నారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ప్రచారం లోచింటు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి స్విఫ్ట్ కొత్త మోడల్ కారు



స్విఫ్ట్ కారును విడుదల చేస్తున్న సినీ హీరో నవదీప్, ఆదర్శ ఆటోమోటివ్ ఎండీ విజయ్ గౌడ్

రాజేంద్రనగర్: అత్తాపూర్‌లోని ఆదర్శ మోటార్స్ షోరూమ్‌లో మారుతి సరికొత్త స్విఫ్ట్ కారును సినీ హీరో నవదీప్ చేతుల మీదుగా ఆదర్శ ఆటోమోటివ్ మేనేజింగ్ డైరెక్టర్ బూరుగు విజయ్ గౌడ్ శుక్రవారం మార్కెట్‌లోకి విడుదల చేశారు. ముందుగా బుక్ చేసుకున్న కస్టమర్లకు నవదీప్ చేతుల మీదుగా కారు కీస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా హీరో నవదీప్ మాట్లాడుతూ... మారుతీ కార్లు బెస్ట్ మెయింటెన్స్ ఫ్రీ కార్లని.. ఎక్కువ మైలేజ్ ఇస్తా యన్నారు. తనకు మారుతీ కార్లు ఇష్టమన్నారు. ఆదర్శ ఆటోమోటివ్ మేనేజింగ్ డైరెక్టర్ బూరుగు విజయ్ గౌడ్ మాట్లాడుతూ అత్తాపూర్‌లోని ఆదర్శ ఆటోమోటివ్ షోరూమ్‌లో కొత్త స్విఫ్ట్ కారును మార్కెట్‌లోకి విడుదల చేయడం సంతోషంగా ఉం దన్నారు. కొత్త స్విఫ్ట్‌లో 6 ఎయిర్ బ్యాగ్స్ స్టాండ ర్డ్‌గా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆటోమోటివ్ సీఈఓ నళినీకాంత్, జనరల్ మేనేజర్ రవీందర్, షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చందనోత్సవం



పూజల్లో పాల్గొన్న గాజుల అంజయ్య

చార్మినార్: చందనోత్సవ సహిత శ్రీ లక్ష్మీ నర్సింహ హోమం శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ పూజల్లో మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య, హరిబౌలిలోని బంగారు మైసమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు మధుసూదన్ యాదవ్, అనంతోజ్ హన్స్‌రాజ్ తది తరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గూడూరు మండలం కంకటావ గ్రామంలోని స్వయంభూ శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి చందనో త్సవం, దీపోత్సవం, హోమం తదితర పూజా కార్య క్రమాల్లో గాజుల అంజయ్య ముఖ్యఅతిథిగా హాజ రుకావడంతో ఉత్సవాల నిర్వాహకులు వరప్రసాద్ వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గాజుల అం జయ్య మాట్లాడుతూ..ప్రతి ఏడాది ఇక్కడ చందనో త్సవ వేడుకలు ఘనంగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కాట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్‌గా భూపాల్



రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ మాణిక్యం కాలనీ ప్రాంతానికి చెందిన డి.భూపాల్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లా డుతూ... కాంగ్రెస్ పార్టీలో పని చేసే వారికి గుర్తింపు ఉంటుందనేందుకు తానే నిదర్శనమన్నారు. పార్టీలో పని చేసే వారికి కాలానుగుణంగా సముచిత స్థానం దక్కుతుందన్నారు. తనకు ఈ పదవిని అప్పగించిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, పొన్నం అశోక్ గౌడ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

సమాజంలో అందరూ సమానమే

చార్మినార్: సమాజంలో కుల వ్యవస్థతో పాటు వర్ణ విభేదాలు, లింగ వివక్షను వ్యతి రేకించి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సమానమని నినదించిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరుడని టీఎస్ బసవ కేం ద్రం అధ్యక్షుడు నాగ్‌నాథ్ మాశెట్టి కొని యాడారు. మహాత్మా బసవేశ్వరుని జయం త్యుత్సవాలను పురస్కరించుకుని శుక్ర వారం టాంక్‌బండ్‌లోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్



జీహెచ్ఎంసీ వెస్ట్‌జోన్ కార్యాలయంలో సెక్టోరల్ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శశాంక్, చిత్రంలో జెడ్సీ, ఏఆర్ఓ స్నేహ

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి ప్రాంతంలో పోలిం గ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ సూచించారు. శుక్రవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఏఆర్ఓ స్నేహతో కలిసి ఆయన సెక్టోరల్ అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ స్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి సమ స్యలు రాకుండా చూడాలన్నారు. కార్యక్రమం లో అధికారులు, సెక్టోరల్ అధికారులు పాల్గొ న్నారు.

వెస్ట్ జోనల్ కార్యాలయంలో..

ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను పూర్తి చేసినట్లు శేరిలింగంపల్లి ఏఆర్ఓ, వెస్ట్ జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ పేర్కొన్నారు. శుక్రవారం వెస్ట్ జోనల్ కార్యాలయంలో మాదాపూర్ డీసీపీ వినీత్‌తో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ నియోజ కవర్గంలో భాగమైన శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం రాష్ట్రంలోనే అతి పెద్దదని అన్నారు. 7.58 లక్షల మంది ఓటర్లు, 633 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. శేరిలిం గంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాన్ని 57 సెక్టా ర్లుగా విభజించి సెక్టార్ ఆఫీసర్లను నియమిం చామని, పోలింగ్ విధుల్లో సెక్టార్ ఆఫీసర్లు కీల కంగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. 14 లోకే షన్లలో 57 సమస్యాత్మక పోలింగ్‌స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. 11 శాతం రిజర్వ్ పోలింగ్ స్టాఫ్‌ను అందుబాటులో ఉంచామని, పోలింగ్ స్టేషన్లకు సిబ్బందిని కేటాయించాల్సి ఉందన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో సాయుధ బలగాల పర్యవేక్షణలో ఈవీఎం, వీవీప్యాట్‌లో భద్రపరిచామని చెప్పారు. గచ్చి బౌలి స్టేడియంలో 12న పోలింగ్ స్టేషన్‌లలో విధులు నిర్వహించే వారికి ఈవీఎం, వీవీప్యా ట్‌లతో పాటు పోలింగ్ సామగ్రి అందజేస్తా మన్నారు. 13న రాత్రి నుంచి ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరుస్తామని పేర్కొ న్నారు. ఓటు హక్కు వినియోగంపై 65 సమా వేశాలు నిర్వహించినట్లు ఆమె వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వార ఓటు హక్కును విని యోగించుకునేందుకు 4116 మంది ఉద్యో గులు దరఖాస్తు చేసుకోగా 3400 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. హోమ్ ఓటింగ్‌లో 222 మంది ఉండగా 203 మంది ఓటు హక్కును ఇంటి వద్దే వినియోగిం చుకున్నారని చెప్పారు. ఎన్నికలకు సంబంధిం చి 21 ఫిర్యాదులు రాగా అన్నింటిని పరిష్కరిం చామని చెప్పారు. 633 పోలింగ్ స్టేషన్లలో వెబ్ కెమెరాలు, 153 లోకేషన్లలో అవుట్ సైడ్ కెమెరాలను అమర్చామన్నారు. ఇప్పటి వరకు రూ.2.06 కోట్ల నగదు, రూ.7.5 కోట్ల విలువ చేసే 19.5 కిలోల బంగారం, రూ.35 లక్షల విలువ చేసే మద్యం, డ్రగ్స్ స్వాధీనం చేసుకు న్నామని వివరించారు. గత అసెంబ్లీ ఎన్నిక లలో 49 శాతం ఓటింగ్ నమోదైందని ఈసారి ఓటింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ 282 మందిని బైండోవర్ చేశామని, 219 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలి పారు. ఇప్పటి వరకు 114 కేసులు నమోదు కాగా 30 మద్యం కేసులున్నాయని చెప్పారు. నాలుగు చెక్ పోస్టులు, 57 ఎఫ్ఎస్‌టీ బృం దాలు, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, గుజరాత్ ఆర్మ్‌డ్ ఫోర్స్‌తో నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి ప్రలోభాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిం చారు. 12 సాయంత్రం 6 గంటల తరువాత ప్రచారం చేయవద్దని, 144 సెక్షన్ అమలులో ఉందని చెప్పారు. స్థానికేతరులు హోటల్స్ వదలి వెళ్లాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ లోకి ఓటు వేసే వారిని మాత్రమే అనుమతిస్తా మని, పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల లోపు పోలింగ్ సిబ్బంది మాత్రమే ఉంటారని తెలి పారు. 200 మీటర్ల లోపు అనుమతించిన వారు లోపలికి రావాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధుల్లో 550 మంది పోలీసులు ఉం టారని, ఏదైనా సమస్య తలెత్తితే డయల్ 100కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు రాజ కీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీఈఓ సుశీంద్ర రావు, వెస్ట్ జోనల్ డిప్యూటీ కమిషనర్ వేణు గోపాల్‌రెడ్డి, డీసీపీలు రంజిత్ రెడ్డి, వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్

శంషాబాద్ రూరల్: మండలంలోని కవ్వగూడ మాజీ సర్పంచు రమేష్‌యాదవ్, మాజీ వార్డు సభ్యులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రం జిత్‌రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చేవెళ్లలో కాంగ్రెస్ గెలుపు కోసం నాయకులు, కా ర్యకర్తలు కృషి చేయాలని రంజిత్‌రెడ్డి సూచించా రు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యుడు ప్రవీణ్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాబురావ్, తదితరులు ఉన్నారు.

ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

శంషాబాద్ రూరల్: మండల పరిధిలోని పాల్మా కులలో ఉన్న మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడి యట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ విష్ణుప్రియ శుక్ర వారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల చివరి వరకు దరఖాస్తులకు అవకాశం ఉందన్నారు. ఎంపీసీ, బీపీసీ, సీఈసీ, ఎంఈసీలో 40 సీట్ల చొప్పున 160 సీట్లు అందుబాటులో ఉన్నా యన్నారు. పదవ తరగతిలో సాధించిన జీపీఏ మార్కుల ఆధారంగా ఆయా కోర్సుల్లో ప్రవేశా లకు అవకాశం కల్పిస్తామన్నారు.

ఏపీ ప్రజలందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

మియాపూర్: హైదరాబాద్‌లో నివాసముంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఏపీ వైఎస్ఆ ర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి నరేంద్రరెడ్డి (నాగిరెడ్డి) ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మళ్లీ వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి రానుందని, వైఎస్ జగన్ రెండోసారి సీఎం కాబోతున్నారని అన్నారు. ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజలందరూ మరోసారి వైసీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలని తెలిపారు.

ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం

మియాపూర్: కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి వి. జగదీ శ్వర్‌గౌడ్ పిలుపునిచ్చారు. మియాపూర్‌లోని నరేన్ గార్డెన్‌లో శుక్రవారం ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి సీతారంజిత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు కాల్వ సుజాతతో కలిసి హాజరయ్యారు.

అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



అత్తాపూర్ డివిజన్ పరిధిలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

అత్తాపూర్: స్వేచ్ఛా వాతావరణంలో దేశ భవిష్య త్తును నిర్ణయించే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజ లందరూ ఓటు హక్కును వినియోగించుకో వాలని అత్తాపూర్ పోలీసులు అన్నారు. శుక్రవారం అత్తాపూర్ డివిజన్ పోలీసుల ఆధ్వ ర్యంలో డివిజన్ పరిధిలో ఓటు హక్కుపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ...ఎలాంటి భయాందోళనకు గురికా కుండా స్వేచ్ఛా వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో అత్తాపూర్ సీఐలు మధు, వెంకట్ రాంరెడ్డి, వెంకన్న, నాగ రాజు, శ్రీనివాస్, ఎస్ఐ కిష్టయ్య, నయూడ హుస్సేన్, రాములు, అత్తాపూర్ ఎస్ఐ మహ మ్మద్ హర్షద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీ, కాటేదాన్ ప్రాంతాల్లో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లా డుతూ ప్రజల్లో అభద్రతాభావాన్ని తొలగించేం దుకు, శాంతి భద్రతలు కల్పించేందుకు పోలీ సులు నిరంతరం అందుబాటులో ఉంటార న్నారు. ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

ఘనంగా అక్షయ తృతీయ పూజలు



గోశాల సేవకులకు కిట్‌లను అందించిన సంస్థ ప్రతినిధులు

మణికొండ: అక్షయ తృతియను పురస్కరిం చుకుని శుక్రవారం మణికొండ మున్సిపాలటీ, అలకాపూర్ టౌన్‌షిప్‌లోని తుల్జారాంభాగ్ దేవాలయాల ఆవరణలో అరుణాచల శివ సేవా సత్సంగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, దానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం దేవీ హోమం, శివునికి రుద్రాభిషేకం , సాయంత్రం గోపూజ, లక్ష్మీకుభేర పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నార్సింగి, కోకాపేట, గండిపేట, బీరం గూడ, జియాగూడలలోని పలు గోశాలలు, దేవాలయాల్లో బ్రహ్మణులకు, గోశాలలో పని చేస్తున్న పేదలకు అక్షయ తృతియ కిట్‌లను పంపిణీ చేశారు. అక్షయ తృతియ రోజున గోశాల సేవకులు, బ్రహ్మణులకు దానాలు చేస్తే భగవంతుడు అక్షయం కాని ధనం, సం పద, పుణ్యం ఇస్తారని అరుణాచల శివసేవా సత్సంగ్ నిర్వాహకులు అన్నారు. 369 మంది దాతల సహకారంతో 150మంది పేద బ్రాహ్మ ణులు, 150 మంది గోశాల సేవకులకు రూ.19,16ల విలువచేసే నిత్యావసరాలు, గొడుగులు, స్వయం పాకం, చెప్పులు, చాప తదితరాలను అందించామన్నారు.

వీసా అవాంతరాలు రాకుండా విద్యార్థులకు శిక్షణ

బహదూర్‌పురా: విద్యార్థులు విదేశాలలో విద్యను అభ్యసించేందుకు వీసా అవాంతరాలు లేకుండా 'కెరీర్ ఎడ్యు'గ్రూప్ శిక్షణ ఇస్తుందని డైరెక్టర్ మహ్మద్ ఇర్ఫాన్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు వీసా సేవలు యూఎస్ఏ, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూరప్‌లతో పాటు మరిన్ని ప్రసిద్ధ ప్రదేశాలలో చదువుకునేం దుకు ఈ శిక్షణను అందిస్తుందన్నారు. శిక్షణలో దరఖాస్తు ఫారా లను నింపడం, సంబంధిత ధ్రువపత్రాలు సేకరించడం, వీసా ఇంటర్వ్యూకు సిద్ధం అవ్వడం తదితర వాటిపై శిక్షణ ఉంటుం దన్నారు. విద్యార్థులకు సంబంధిత కోర్సులపై 'కెరీర్ ఎడ్యు'గ్రూప్ అనుభవజ్ఞులైన నిపుణులు వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా వ్యక్తిగతీక రించిన మార్గదర్శకత్వాన్ని అందిస్తారని తెలిపా రు. అనుభవజ్ఞులైన నిపుణుల తో శిక్షణ ఇప్పిం చడం, కెరీర్‌ను ఎలా మార్చు కోవాలో ఈ శిక్షణ లో ఉంటుందన్నారు. విద్యార్థుల విజయానికి సమగ్రమైన మద్దతు, నిబద్ధతతో 'కెరీర్ ఎడ్యు' గ్రూప్ విద్యార్థులను వారి విద్యాపరమైన ఆకాం క్షలను ప్రపంచస్థాయిలో కొనసాగించేందుకు సాధికారతను కల్పిస్తుందని ఆయన తెలిపారు.

ప్యాకేజీల కోసమే పార్టీ వీడారు..

- కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్లపై బీఆర్‌ఎస్ నేతల ధ్వజం
- బీఆర్‌ఎస్ హయాంలోనే శంషాబాద్ అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న శంషాబాద్ బీఆర్‌ఎస్ నేతలు

శంషాబాద్: ప్రలోభాలు, ప్యాకేజీల కోసమే కొందరు కౌన్సిలర్లు బీఆర్ఎస్‌ను వీడారని దీం తో పార్టీకి జరిగే నష్టమేమీ లేదని బీఆర్ఎస్ నేతలు అన్నారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్. గణేష్‌గుప్తా, మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ, వైస్ చైర్మన్ బండిగోపాల్ యాదవ్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు డి. వెం కటేష్‌గౌడ్‌తో పాటు కౌన్సిలర్లు వై. కుమార్, అశోక్, అజయ్, వెంకటేష్, తదితరులు మాట్లాడారు.. స్వలాభం కోసం పార్టీ మారిన కౌన్సిలర్లు ఏ మొహం పెట్టుకుని ప్రజల మధ్య తిరుగుతారన్నారు. బీఆర్ఎస్ బీ ఫాంపై గెలిచి ఎన్నికల సమయంలోనే అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరామని అబద్ధాలు చెప్పడం దారుణమన్నారు. బీఆర్ఎస్ హయాంలో మున్సిపాలిటీలో రూ. 100 కోట్లకు పైగా అభివృద్ధి జరిగిందన్నారు. ఇప్పటి వరకు పార్టీ మారిన ఆరుగురు మినహా మిగతా ఎవరూ కూడా పార్టీ వీడడం లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సారథ్యంలో తామంతా బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరా జ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామ న్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లావణ్య శ్రీనివాస్‌గౌడ్, పుష్పలత బుచ్చిరెడ్డి, కొనమొల్ల భారతమ్మ, విజయలక్ష్మీ, మురళి తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల గడ్డ బీఆర్‌ఎస్ అడ్డా: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రోడ్డుషోలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

బండ్లగూడ: చేవెళ్ల గడ్డ బీఆర్ఎస్‌కు అడ్డా అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం హైదర్శాకోట్‌లో నిర్వహించిన రోడ్డు షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన పార్లమెం ట్ ఎన్నికల్లో రెండుసార్లు చేవెళ్ల లోక్‌సభ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాదించరని, ఈసారి కూడా బీఆర్ఎస్ అభ్య ర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాందాస్ ముదిరాజ్, పార్టీ అధ్యక్షుడు అంతారం నరేష్, కార్పొరేటర్ సాగర్‌గౌడ్, రవీం దర్‌రెడ్డి, మహేందర్, సురేష్‌గౌడ్, పాండు, హరీష్‌గౌడ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి



ప్రచారంలో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్

బండ్లగూడ: తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానే శ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా శుక్రవారం కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్‌లో నాయకులు, కార్యకర్తలతో ఇంటింటి ప్రచారాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో పాపయ్య యాదవ్, నదీమ్, హఫీజ్ ఖాన్, మస్తాన్, సావి త్రి, రాజు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ డైరెక్టర్ కన్నుమూత



భిక్షపతి (ఫైల్)

మణికొండ: నార్సింగి వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) డైరెక్టర్, ఖానాపూర్ నాయకుడు ఎన్. భిక్షపతి ముది రాజ్ కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా అనా రోగ్యంతో బాధపడుతున్న ఆయన నాలుగు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. పీఏసీఎస్ చైర్మన్ టి. కృష్ణ, వైస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్ట ర్‌లు ఆయన భౌతికకాయం వద్ద నివాళులు అర్పించారు. ఖానాపూర్ గ్రామంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.

దరఖాస్తుల ఆహ్వానం

'మనూ'లో ఇంగ్లిష్ కోర్సులో మెరిట్ ప్రాతిపదికన ప్రవేశాలు
జూన్ 30 లోగా దరఖాస్తు చేసుకోవాలి

రాయదుర్గం: మనూ విశ్వవిద్యాలయంలోని ఇంగ్లిష్ విభాగంలో మెరిట్ ప్రాతిపదికన ఇంగ్లిష్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులను కోరుతున్నామని 'మనూ' ఆంగ్ల విభాగం హెడ్ ప్రొఫెసర్ కొత్తచె రువు నాగేంద్ర శుక్రవారం తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు లను సమర్పించడానికి జూన్ 30 ఆఖరు అని తెలిపారు. ఎంఏ ఇం గ్లిష్ విభాగం గచ్చిబౌలిలోని 'మనూ' ప్రధాన క్యాంపస్‌లో 60 సీట్లు, లక్నో క్యాంపస్‌లో 30 సీట్లు, శ్రీనగర్ క్యాంపస్‌లో 30 సీట్లు అందుబాటులో ఉంటాయన్నారు. వివరాలకు యూనివర్శిటీ వెబ్ సైట్‌ను సందర్శించాలని సూచించారు.

హెచ్‌సీయూ ప్రొ.గీతకు ప్రతిష్టాత్మక అవార్డు



రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ ప్రొఫెసర్ గీతకు వీసెన్ ఫెల్డ్ అవా ర్డు–2025 లభించింది. ఈ అవార్డు అందు కున్న మొదటి భారతీయురాలు ఆమె.హెచ్‌సీ యూలోని స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ గీతా వేము గంటిని అసోసియేషన్ ఫర్ రీసెర్చ్ ఇన్ విజన్ అండ్ ఆప్తాల్మాలజీ(ఏఆర్‌వీఓ) యొక్క ప్రతిష్టాత్మక వీసెన్ ఫెల్డ్ అవార్డు–2025 కు ఎంపిక చేశారు. ఆమె నేత్ర వైద్య రంగంలో సహకారం, పరిశోధన, అంకితభావానికి ఈ అవార్డుకు ఎంపిక చేశారు.

కాంగ్రెస్ పార్టీకి సీపీఎం మద్దతు

శేరిలింగంపల్లి: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సీపీఎం మద్దతు ఇస్తోందని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డిని గెలిపించాలని సీపీఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి సి.శోభన్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ఇం డియా కూటమి ఏర్పాటైందని, అందులో భాగంగానే కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా బీజేపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు.అధిక ధరలతో ప్రజలు అసంతృప్తితో ఉన్నారన్నారు. సీపీఎం శేరిలింగంపల్లి నియోజకవర్గ కమిటీ సభ్యులు మాణిక్యం, కె.కృష్ణ, రవి, కృష్ణా రెడ్డి, వరుణ్ ఉన్నారు.

ఆలయ వార్షికోత్సవం

రాయదుర్గం: గచ్చిబౌలిలోని శివసాయిక్షేత్రంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయంలో అఖండ దీపారాధనతో ఆరంభించారు. అనం తరం మండపారాధన, వాస్తు, క్షేత్రపాలక సర్వతోభద్ర మండ లపూజ, ప్రధాన కలశస్థాపన, ధ్వజారోహణ, యాగశాల ప్రవేశం అగ్నిప్రతిష్టాపన, గణపతి, నవగ్రహ హోమాలు భక్తిశ్ర ద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాల అనం తరం భక్తులకు దర్శనం కల్పించారు. ఏర్పాట్లను ఆయల మేనే జింగ్ ట్రస్టీ వాసిరెడ్డి పార్వతి, నిర్వాహకులు పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారు, స్వామివార్లను దర్శించుకున్నారు.